

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్





శనివారం 8 మార్చి 2025 పేజీలు 11


# పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లు



## పరిశీలించిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మహిళా ఆర్థిక స్వలంబన దిశగా మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క అన్నారు. మార్చి,8వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను కంటోన్మెంట్ ఏమ్మెల్యే శ్రీగణేష్,రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రెటరి వికాస్‌రాజ్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ మహేష్ భగవత్,సెర్ప్ సి.ఈ.వో. దివ్య దేవరాజన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇతర శాఖల ఉన్నతాధికారులతోకల్సి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, మహిళలకు ఆర్థిక స్వలంబన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె చెప్పారు. మార్చి,8వ తేదిన సాయంత్రం 6.00 గంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకుకకికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిగారు,రాష్ట్ర మంత్రులు,శాసన మండలి సభ్యులు,ఎం.పి.లు,ఏమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొంటున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా మహిళా సంఘాలకు మొదటి విడతలో 150 ఆర్టీసి బస్సులను అందించడం జరుగుతుందని,జిల్లాలనుంచి వచ్చే మహిళలకుందరికి ఏక్కడకూడా ఇబ్బందులు కలుగకుండా సమన్వయంగా కల్సి పనిచేసి,పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌తోపాటు జిల్లాలనుంచి సుమారు 55వేలకుపైగా మహిళలు పాల్గొంటున్నారని,వేసవి దృష్ట్యా ఆదిశగా ఏర్పాట్లు ఉండేలా తగిన చర్యలు చేపట్టాలని,ఏక్కడ కూడా ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా ముందస్తు ప్రణాళికతో వచ్చే

మిగతా 2లో

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృఎద్దే పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీలో 17 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నియోజ కవర్గాన్ని ఎంతో అభివృఎద్ధి చేశామని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నియోజకవర్గ

మిగతా 2లో

# మహిళా దినోత్సవ సంబరాలు




ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో సంబరాలు జరిగాయి. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డి.కే అరుణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల పాత్ర రోజూ దిన చర్య లో ఎక్కువ గా ఉంటుందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం ప్రధాని మోది చేశారని, 33% మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు లో ఆమోదింప చేశారని గుర్తు కు తెచ్చారు. సునీత విలియమ్స్ రోదసీ యాత్ర చేశారని, దాదావు 10 నెల లు గా అంత రిక్షం లో ఉన్నారని , ఆమె గొప్ప సాహసి అని గీతా మూర్తి మెచ్చుకున్నారు. దేశ ఆర్థిక మంత్రి

మిగతా 2లో

# ప్రఖ్యాత బ్రాండెడ్ సంస్థలు నగరంలో సేవలందించడం అభినందనీయం

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అంతర్జాతీయ స్థాయి బ్రాండెడ్ సంస్థలు తమ కార్యకలాపాలను నగరంలో కొనసాగించేందుకు ముందుకు వస్తుండడం సంతోషంగా ఉందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లో ఉడ్ ల్యాండ్ సంస్థ కార్యకలాపాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరానికి నిత్యం వస్తున్న విదేశీ టూరిస్టులు వారి అవసరాలకు అనుగుణంగా ఆహారం విషయంలో, వస్తువుల విషయంలో ప్రపంచంలోనే ఏ దేశంలో దొరికేవైనా ఇక్కడ లభిస్తుండడం గొప్ప విషయం అన్నారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2ను గత కొన్ని రోజుల నుంచి చూస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన సంస్థల సేవలన్నీ ఇక్కడ లభిస్తున్నాయని అన్నారు. ప్రఖ్యాతిగాంచిన సంస్థలు హైదరాబాద్లో వారి సంస్థల కార్యకలాపాలను విస్తరించడం వల్ల వ్యాపార వృాఎద్ధి తో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నుంచి వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా ఏజీఎం లీలా ప్రసాద్ మాట్లాడుతూ బంజారాహిల్స్ లో తాము 24వ బ్రాంచ్ ప్రారంభించినట్లు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దిశలో కృాఎషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి** :వాహనాలన్నింటిని పార్కింగ్ ప్రాంతాలకు తరలించాలని ఆమె సూచించారు. ఏర్పాట్లు చేసిన సెక్టార్లలో మహిళలు అందరిని పంపించాలని,ప్రతి సెక్టార్‌లో తాగునీరు,బటర్ మిల్క్‌ను ఏర్పాటు చేయాలని,ఏర్పాటు చేసిన గేట్లద్వారా వచ్చే మహిళలకు ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు తప్పక ఉండాలని,వచ్చిన వారందరిని ఆయా గ్యాలరీల్లో పంపించాలని ఆమె సూచించారు. ప్రాంగణంలో స్టేజ్ ఏర్పాట్లను ఆర్. అండ్ బి., అధికారులతో అడిగి తెలుసుకుని స్టాల్స్,తాగునీరు,మెడికల్ స్టాల్స్,మొబైల్ టాయిలెట్స్,అగ్నిమాపక వాహనాలను నిర్దేశించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలనిజరుగుతున్న పనుల ఏర్పాట్లు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. వేడుక ల్లో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 250 మంది కళాకారులచే పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎం.డి. ముషారఫ్ అలీ,జలమండలి కమీషనర్ అశోక్‌రెడ్డి, సెక్రెటరి పి.ఆర్. లోకేష్‌కుమార్,ఐ.అండ్ పి.ఆర్. కమీషనర్ ఎస్. హరీష్,డి.ఐ.జి. తక్సిర్ అహ్మద్, డి.ఐ.జి. లక్ష్మి పెరుమల్,భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. హరికృష్ణ, బల్దయా లతోపాటు ఆర్. అండ్ బి.,విద్యుత్,పోలీస్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి : ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి



చందానగర్,మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన , ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ,సినీ గాయకుడు రవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ. భిన్నంగా సుభాషిణి ఏడుపదుల ఏళ్లు నిండినా ఎందరికో ఉపాది కల్పించటం అభినంనీయమన్నారు..ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాధ్యాయురాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త, మేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు వసీరా.. పత్తిపాక సురేందర్,శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్రబాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, కుటుంబ సభ్యులు వేణు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి** :అభివృాద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి పరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు మరియు దేవమ్మ బస్తీ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృాఎష్ణ, దేవమ్మ బస్తీ బసవేశ్వర్, కోశాధికారి ప్రవీణ్ చారి, బస్తీ వాసులు శ్రీనివాస్ గుప్తా, తిరుమల్ రెడ్డి, వెంకట్రావు, నరేందర్ రెడ్డి, వీరాచారి, రామ్ రెడ్డి, వెంకటేష్, నాగిరెడ్డి, సురేష్, జి. పద్మమ్మ, మల్లన్న, రాములు, మహేందర్ గౌడ్, శ్యామ్, వేణుగోపాలరావు, సన్నీ, ఆంజనేయులు, మహేష్ గౌడ్, విష్ణు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో విద్యార్థినికి తీవ్ర గాయాలు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

- రెయిన్ బో స్కూల్ వద్ద విద్యార్థి తల్లిదండ్రులు,బంధువులు ఆందోళన
- పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ
- విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే గాంధీ,స్థానిక నాయకులు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కరెంట్ షాక్ తో విద్యార్థిని తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చందానగర్ లోని రెయిన్ బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ, స్నేహితురాలితో కలిసి షటిల్ ఆడుతుండగా కాక్ విద్యుత్ తీగ పై పడింది.దీంతో ఇనుపరాడ్ సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి దవఖానకు తరలించారు. కాగా గౌరీ తల్లిదండ్రులు తమ పాప స్కూల్ లో ఉందని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాపను స్కూల్ నుంచి బయటకు ఎలా పంపిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం విద్యుత్ షాకు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని, పోలీసులు పిలిచినా రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందన్నారు. రెయిన్ బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులగా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారంటూ వాపోయారు.దీంతో వారు స్కూల్ ఎదురుగా విద్యార్థి తల్లిదండ్రులు.బంధువుల ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ స్థానిక నాయకులతో కలిసి ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులను,బంధువులను పరామర్శించారు.జరిగిన సంఘటన చాలా బాధాకరమని, దురదృాఎష్టకరమని అన్నారు.అనంతరం బాలిక ఆరోగ్యం విషయం అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే గాంధీ. మెరుగైన వైద్యం కోసం కృాఎషి చేస్తానని, తప్పకుండా న్యాయం చేస్తామని, పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని, అధైర్య పడవద్దని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ,న్యాయం జరిగేలా చూస్తామని, నిర్లక్ష్యవు రితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృాఎతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,స్థానికులు తదితర నాయకులు ఉన్నారు.

# మహిళా దినోత్సవ సంబరాలు

**మొదటి పేజి తరువాయి** :నిర్మలా సీతారామన్ గత 8 సంవత్సరాలుగా ఆ పదవి నిర్వహిస్తూ ఉన్నారని ఆమె అన్నారు. ఇది ఒక మహిళ గొప్ప తనం అని పేర్కొన్నారు. ప్రతీ మహిళ లో గొప్ప శక్తి ఉంటుందని, దాన్ని పైకి తీసుకు రావాలని, తద్వారా సమాజ సేవ చేయాలని గీతా మూర్తి మహిళలందరినీ కోరారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎం. జయశ్రీ , శ్రీ లతా రెడ్డి, ఇంకా ఇతరులు ఈ సభ లో పాల్గొన్నారు

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి: షేక్ జాన్‌బీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మహిళలు తమపై తమకున్న నమ్మకం,ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మల్కాజిగిరి సర్కిల్ కమిటీ అధ్యక్షురాలు, దళిత బహుజన మహిళ సేవా సంఘం జనరల్ సెక్రటరీ షేక్ జాన్ బీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా మహిళలకు ఆమె శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గృాఎహిణిగా ఇంటికి అంకిత మైన మహిళలు నేడు వివిధ రంగాలతో పాటు రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తు న్నారన్నారు. రిజర్వేషన్లు కల్పించడంతో వివిధ రాజకీయా పార్టీలలో మహిళలు ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తుండటం అభినందనీయమన్నారు. మహిళలు విద్యా రంగంలో మరింత అభివృాఎద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుంది. గర్భిణీ స్త్రీల కు, బాలింతలకు, పౌష్టికహారం అందిస్తుంది. మహిళల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేయ డం వంటివి బాగున్నాయి. ఎన్ని ఒడిదుడుకు లు ఎదురైనా, తను ఎంచుకున్న వృాఎత్తికి న్యాయం చేయడం మహిళ కర్తవ్యమని షేక్ జాన్ బీ అన్నారు.

# యూనియన్ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ అధ్యక్ష్యులు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని వివిధ యూనియన్ నేతలు, స్థానిక కాలనీ వాసులు శుక్రవారం తన నివాసంలో శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించిన అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ 1104 యూనియన్ నేత సర్వేశ్వర్, 327 యూనియన్ నాయకులు సంధ్యా అశోక్, 1535 యూనియన్ కమిటీ సభ్యులు సిర్రా ఆనంద్ కుమార్, కాలనీ వాసులు సుబ్రహ్మణ్యం రాజు, లయన్ రాజశేఖర్, అశ్విన్ కుమార్, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా యూనివర్సిటీ వీసీ సూర్య ధనంజయ్‌కు ఉమెన్ ఆఫ్ ది 2025 అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్.: అమెరికా చికాగో కు చెందిన సుబ్రదర్ అమిర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోఠి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్ కు ది ఉమెన్ ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డును ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శాలువా మెమొంటో, పూలమాల కిరీటం, సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రివుల్ కోడ్ చైర్మన్ జస్టిస్ వామన్ రావు దేశ్పాండే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో మహిళల స్వాభిమానం ఆత్మగౌరవం సమాన హక్కుల సాధనం కోసం జరువుకునేదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అన్నారు. స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే మార్చుకోవలిగే ఉన్నత స్థితికి చేరుకొని శ్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియ చెబుతూనే ఉన్నారని అన్నారు. సుబేదార్ అమీర్ పీస్ గ్లోబుల్ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మహిళల పట్ల జరుగుతున్న హింసలను నిరసిస్తూ, హక్కుల కోసం, న్యాయం కోసం జరిగే పోరాటాలకు నాందిగా జరువుకోవాలని అన్నారు.

అవార్డు గ్రహీత ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ మాట్లాడుతూ... మహిళలు వురుషులతో అన్నింట సమానమని , ఆకాశంలో సగం అని వారి అభివృద్ధికి ఆటంకం కలిగించడం అంటే ప్రజా సంక్షేమానికి గొడ్డలి పెట్టడం వంటిదే అని అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ... విద్యాపరంగా మహిళలు పెరిగిన నాడే, సమాజం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని అన్నారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ ధనంజయ్ నాయక్ మాట్లాడుతూ... మహిళా దినోత్సవం జాతిని సరైన దశలో నడిపించే సాధనం కావాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ విద్యావేత్తలు ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, యాస్మిన్ కౌసర్ కోఆర్డినేటర్లు, రాజేందర్ ముదిరాజ్, కుమారి స్వాఎజన గౌడ్, కుమారి రేషు వైష్ణవి, కుమారి తాసిల్ సభ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు యూనివర్సిటీ ఆచార్యులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ వర్సిటీలో ఫిట్ ఇండియా

## అరుణయోగా శిక్షణ, పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో యోగా సెషన్






హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు - క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫిట్ ఇండియాలో మహిళల క్రీడా వారోత్సవాల్లో భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అరుణయోగా శిక్షణ, పరిశోధన సంస్థ సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ యోగా శిక్షణ, పరిశోధన సంస్థ, యోగా ఆచార్య శ్రీలక్ష్మి యోగా సెషన్ లో విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులకు యోగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి; డా. ఎన్.రజనీ; విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె.శ్రీదేవి, డా. రజనీ, డా.ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థిలు తదితరులు యోగా శిక్షణలో పాల్గొన్నారు.

# శ్రీ పురం కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో శుక్రవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీపురం కాలనీ ఫేస్ -2 పార్కులో 21 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయనున్న చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్, ఓపెన్ జిమ్ స్థలాన్ని కాలనీ వాసుల కోరిక మేరకు పరిశీలించారు. కాలనీ వాసులు పార్కులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్ కొరకు 21 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంలో కృషి చేసి సహకరించిన కార్పోరేటర్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ పార్కులో వీధి దీపాలు, కాలనీలో రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ దశల వారిగా కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమార్, శ్రీ పురం కాలనీ ఫేస్ - 2 అధ్యక్షులు కాల్వ శ్రీధర్‌రెడ్డి, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ -2 జి. మహేందర్ రెడ్డి, చిగురింత సికిందర్‌రెడ్డి, పాశం విఠల్‌రెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జంగయ్యగౌడ్, కండె రాజేందర్, సురేందర్‌రెడ్డి, బాకారం నర్సింహ్మరెడ్డి, డా. బృంగి శరీష్‌కుమార్, వెంకట్రాంరెడి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, అరవింద్‌రెడ్డి, గోలి ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, బిజెపి నాయకులు పవన్‌కుమార్, కిషోర్‌కుమార్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# సాయి అలేఖ్య రెమిడి మహిళా దినోత్సవ వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాయి అలేఖ్య సేవా కల్చరల్ సంస్థ ఆధ్వర్యం లో చాకలి ఐలమ్మ స్త్రీ శక్తి పురస్కారాల ప్రధానం ; మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.రెమిడీ హాస్పిటల్స్ సౌజన్యంతొ ఈ వేడుకలు జరిగాయి. అరుణ ఉపద్రష్ట సంస్థ అలేఖ్య వ్యవస్థాపకురాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టరు జీ వీ వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన మహిళలను సంస్థ ఘనంగా సత్కరించింది. సంప్రదాయ దుస్తులు..చీర లోని గొప్పతనం తెలుసుకో సందేశంతో ఫ్యాషన్ షో నిర్వహించారు.పలువురు కాంగ్రెస్ నేతలు కార్పొరేటర్లు హాజరయ్యారు.బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు హాజరయ్యారు. డాక్టర్ శోభా ; సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆకాంక్ష లను ఘనంగా సత్కరించారు.

# మూడు రోజుల ఆభరణాల ప్రదర్శన ప్రారంభించిన పీఎంజే ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వ్యాపారంలో కొత్త ప్రమాణాలను సృష్టించడంతో పాటు హస్త కళను ప్రోత్సహించడంలో ప్రసిద్ధి చెందిన పీఎంజే జ్యువెలర్స్ శుక్రవారం తాజ్ కృష్ణలో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించిందని జూబ్లీహిల్స్ పీఎంజే జ్యువెల్స్ ఫ్లాగ్షిప్ స్టోర్ హెడ్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తాము ప్రదర్శించే డిజైన్లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన హస్తకళ నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. సాంప్రదాయ డిజైన్లు మొదలు ఆధునిక హంగుల వరకు అందుబాటులో ఉంచామన్నారు. మార్చి 7న ప్రారంభమైన ఈ మూడు రోజుల ప్రదర్శన మార్చి 9 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనకు హిమాయత్నగర్ స్టోర్ మేనేజర్ చక్రపాణి, చందానగర్ స్టోర్ మేనేజర్ పాండు గౌడ్ తోపాటు నగరంలోని ప్రఖ్యాత సామాజికవేత్తలు హాజరైనట్లు చెప్పారు.

# స్త్రీ లేనిదే సమాజం ముందుకు నడవదు : బాలానగర్ సీఐ నర్సింహరాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ శ్రీ శ్రీ నగర్ సీఐటీయూ భాస్కర్ రావు భవన్ లో అంతర్జాతీయ శ్రమిక మహిళా దినోత్సవల సందర్భంగా మహిళా కార్మికుల ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ సెమినార్ కార్యక్రమానికి బాలానగర్ సీఐ నర్సింహరాజు సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రపంచ దేశాల అభివృద్ధి లో మహిళా పాత్రనే కీలకం మార్పు అనేది ఎక్కడ నుండో కాదు మన ఇంటి నుండే మొదలు కావాలని అన్నారు. మహిళా లు అన్ని రంగాలలోకి రావాలని అన్నారు. మన కడుపు లో పుట్టిన అమ్మాయి నీ, అబ్బాయి అయినా ఇద్దరినీ ఒకే లా పెంచాలని అన్నారు. ఇద్దరికీ సమాజం యొక్క పరిస్థితి లు చెప్పుతూ ఉండాలి అని అన్నారు. లింగ వివక్ష కు అవకాశం ఇవ్వకూడదు అని అన్నారు. అనంతరం శ్రమిక మహిళాలకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైథున్, సంగీత, అంబికా, లక్ష్మి సౌజన్య, శిరీష, జి. సుగుణ, ధర్మ రావు, స్వర్ణ, కవిత, మంజుల, సౌగభ్యమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
XADDL JUNIOR CIVIL JUDGE CITY
CIVIL COURT AT HYDERABAD
O.S.No.730 of 2025

Between:-
ChippalaTurutuNarsing Rao Jyothi Prasad And others ...Plaintiffs
A n d
1) The Tahsildhar, Musheerabad Mandal, Hyderabad District
2) To all the concerned ...Defendants
To
All the Concerned

Whereas my clients 1) ChippalaTurutuNarsing Rao Jyothi Prasad, S/o: C S Narsinga Rao, aged about 49 years, Occu: Pvt Employee, 2) ChippalaTurutuNarsing Rao Urmila Devi, W/o: C S Narsing Rao, aged about 73 years, Occu: Household, 3) C N Naveena Rekha, W/o: Darshanam Mitra Sudhama, D/o: C S Narsinga Rao, aged about 52 years, Occu: Household, 4) ChippalaTurutuNarsing Rao Aparna, D/o: C S Narsing Rao, aged about 47 years, Occu: Household, All are R/o: H.No.1-3-183/40/57b, Gandhi Nagar, SBI Colony, New Bakaram, Hyderabad District, has filed the above suit for Declaration of legal heir to Late C S Narsing Rao.

The above said case is posted on 21.03.2025. If anyone has objection in declaring my clients as legal heirs to Late C S Narsing Rao, you are hereby requested to appear on 21.03.2025 before Hon'ble XAdditional Junior Civil Judge, City Civil Court at Hyderabad at 10.30 am., in person or by an Advocate. In failure, the matter will be decided exparte in your absence.

By order of the court.
Karra V V S N Murthy
Advocate
# 402, 4th Floor, Orion Plaza,
Road No.3, Banjara Hills, Hyderabad - 32
Cell No. 9441670405

# మహిళా దినోత్సవానికి ఘనంగా విజ్ఞాన్ ఆన్‌లైన్ ప్రత్యేక స్కాలర్‌షిప్

VIGNAN'S ONLINE Driving your future

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (డీమ్డ్-టు-బి యూనివర్శిటీ) యొక్క ఆన్లైన్ లెర్నింగ్ విభాగమైన విజ్ఞాన్ ఆన్లైన్ ప్రత్యేక స్కాలర్షిప్పు ప్రకటించింది. మార్చి 11 వరకు అన్ని డిగ్రీ ప్రోగ్రామ్లపై 15 శాతం రాయితీ అందించనుంది. చూస్ యూ అనే ప్రచారం విద్యలో పెట్టుబడి పెట్టడం ద్వారా మహిళలు తమ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రోత్సహిస్తుంది. ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, ఆర్థిక పరిమితులు లేకుండా మహిళలు తమ విద్యా లక్ష్యాలను సాధించడానికి సహాయపడటమే లక్ష్యంగా పెట్టుకుంది. విజ్ఞాన్ గ్రూప్ సీఈఓ డాక్టర్ కె. మేఘన మాట్లాడుతూ, మహిళలు కార్యాలయాల్లో సమతుల్యతను తీసుకురావడంలో, బహుళ బాధ్యతలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ వారం అంతా మహిళలకు విజ్ఞాన్ ఆన్లైన్ ప్రత్యేక స్కాలర్షిప్లను అందిస్తున్న నేపథ్యంలో, మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలు విద్యలో పెట్టుబడి పెట్టడం ద్వారా నాయకత్వ, కమ్యూనికేషన్, సహకార నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చు. పరిశోధనల ప్రకారం, నాయకత్వ స్థానాల్లో మహిళలు ఉన్న సంస్థలు వృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మహిళలు సహజంగా బలమైన సంబంధాలను ఏర్పరచుకుంటారు, సమర్థవంతమైన పని వాతావరణాన్ని సృష్టిస్తారు. ఈ స్కాలర్‌షిప్ అన్ని డిగ్రీ ప్రోగ్రామ్లకు వర్తించనుండగా, మహిళా అభ్యాసకులు తమ ఆసక్తులు, ఆశయాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : మౌలిక వసతుల కల్పనతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనతోనే సమాగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్,



మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికై మరింత కృషి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ అభివృద్ధికై మరింత కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా డివిజన్ పరిధిలో మిగిలిపోయి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు మరియు దేవమ్మ బస్తీ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, సంజయ్ పురి కాలనీ అధ్యక్షులు జి.అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు హరి శర్మ, షౌకత్ పాషా, కాలనీవాసులు శ్రీను, మల్లేష్ గౌడ్, దామోదర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు జన్మదిన వేడుకలు

- డివిజన్ వ్యాప్తంగా జన్మదిన వేడుకలు
- నాయకులు కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి నివాసంలో నాయశ్రీ ఫౌండేషన్ సంబంధించిన అనాధ పిల్లలతో స్థానిక నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నాయశ్రీ ఫౌండేషన్ వారికి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా నాయస్రీ ఫౌండేషన్ కి సంబంధించిన అనాధ పిల్లలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ వారు అనాధ పిల్లలను చేరదీసి దాతల సహకారంతో వాళ్ళని స్కూల్లో చేర్పించి చదివించి వాళ్ళ కుటుంబ సభ్యులు వాళ్లను చూసుకుంటున్నందకు వారిని అభినందించారు.

# ఎంఆర్ఐఈటీలో అహిల్యాబాయి జయంతి ఉత్సవాలు




దుండిగల్ మేజర్ న్యూస్ : మైసమ్మ గోడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం లోకమాత దేవి అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఆర్.సీ.ఈ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహిల్యా బాయి గొప్ప ధైర్యవంతురాలని, సామాజిక సంఘసంస్కర్త అని తెలిపారు. 17 వ శతాబ్దంలో సనాతన ధర్మాన్ని పరిరక్షిం




చడంలో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాస్, కళాశాల హెచ్ ఓ డి లు, డిన్ లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అన్ని వర్గాల చూపు బీజేపీ వైపే

### కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నా రని మల్కాజిగిరి కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలలో బీజేపీ అభ్యర్థు లు ఘన విజయం సాధించడంతో గురువా రం రాత్ర మల్కాజిగిరి, ఆనంద్ బాగ్ చౌరస్తా లలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగ కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కి, పూటకో మాట చెబుతూ పబ్బం గడువుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈ ఎన్నిక ల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కైనా పట్టభద్రులు, టీచర్లు బీజేపీని ఆశీర్వదించా రని ఈ సందర్భంగా ఓటు వేసి బీజేపీని గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సారి ఎన్నికల ఫలితాలు వెలవడిన వెంటనే, ఈవీఎంలను విమర్శించే వారు ఇప్పుడు ఏమి చెబుతారని ఆయన ప్రశ్నిం చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.కె మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మూడింట,రెండు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి గెలుపొందడం శుభపరిణామన్నారు. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానమైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ గెలుచుకోవడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వా నికి పతనం ప్రారంభమైందని,తెలంగాణలో వారికి ఇక నూకలు చెల్లినట్టేనన్నారు. ఎన్ని కల సమయంలో రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందడం వల్లనే ప్రజలు తీవ్ర నిరాశతో రగిలిపోయి, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించారన్నారు. ఈ విజయోత్సవ సంబురాలలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ గౌలీకర్ ఆనంద్, సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్, సునీల్ యాదవ్, రామకృష్ణ, ప్రసన్న కుమారి, ధన లక్ష్మి, సుదర్శిని, వేణుగోపాల్ యాదవ్, జై శ్రీరాంకిరణ్, సాయి పటేల్, ఉడుత నవీన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నాం

## సమాజంలో మహిళల పాత్ర కీలకం: మేకల మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమాజంలో మహిళల పాత్ర కీలకమని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మౌలాలి లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... మహిళ ఈ సృష్టికి ఒక కానుక. ఆమె శక్తి అపారం, ఆమె యుక్తి అమూల్యం. మహిళల శక్తి ముందు ఏ శక్తి నిలబడలేదని, సమాజం లో మహిళల పాత్ర ఎనలేనిదని అన్నారు. ఆమె తన ఊహ తెలిసిన చిన్ననాటి నుంచి బంధాలు, బాధ్యతలు, కుటుంబ సంతోషం, బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రేమ, ఆప్యాయత, అనురా గాలు పంచి తన కుటుంబమంతా ఆనంద నందనవనంగా మార్చే శక్తి మహిళలకే ఉందని తెలిపారు. యాత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా' అని పెద్దలు ఎప్పుడో మహిళలను దేవతగా ఉన్నత స్థానాన్ని కల్పించారని వివరించారు. ప్రస్తుతం మన దేశ రాష్ట్రపతి పదవితో పాటు, దేశ ఆర్థిక వ్యవస్థని మహిళలకు అప్పజెప్పారంటే మనం స్త్రీకి ఇచ్చే ప్రాధాన్యత, గౌరవం ఎంతో ఉందన్నారు. సహనం, ఓర్పు, విచక్షణా జ్ఞానం, మనోధైర్యం అనేవి మహిళలకు స్వత హాగా ఉండే ప్రధాన లక్షణాలని తెలిపారు. ఎక్కడైతే స్త్రీ గౌరవం, పూజించబడుతుందో ఆ ఇంట ఆనందం, సిరిసంపదలు వెల్లివిరు స్తాయని ఈ సందర్భంగా మోహన్ యాదవ్ మహిళలందరికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించుకుందాం ..

## కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇసామియా బజార్ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 13 నుండి 18 వరకు బ్రహ్మాండంగా నిర్వహించుకుందామని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బీశ్వ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ , పోలీస్, ట్రాఫిక్ విభాగాల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కోరారు. ఏ ఎం హెచ్ ఓ, ఇంజనీరింగ్, డీజీఎం, వాటర్, ఎంటమాలజీ ,యు బి డి , మస్కిటో ఫాగింగ్, స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ , ఫైర్ విభాగాల అధికారులతో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. మార్చి 13న ప్రారంభమయ్యే నరసింహస్వామి ఉత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గడిచిన బ్రహ్మోత్సవాలలో అందించిన సహకారాన్ని యధావిధిగా ఈ ఏడాది ఉత్సవాలలో అందించి విజయవంతం అయ్యేవిధంగా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. 16న స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతున్నందున, ప్రత్యేకంగా బందోబస్తు ,ఊరేగింపుకు కావాల్సిన వీధి దీపాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు వాటర్ విభాగం నుండి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఉన్నారు. ముందస్తుగా గుంతలుగా ఉన్న రోడ్ల ను, బీటీతో మరమ్మత్తులు చేయాలన్నారు. మహిళా కానిస్టేబుల్స్ తో దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భీశ్వ ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ సభ్యులు అనిల్ గుప్తా , రాకేష్, సంజయ్ గనాటే ,కావ్య, శ్రీకాంత్ ,ఆశిష్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ వారిచే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి బిఎన్రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ముఖ్య అతిధిగా హాజరై మహిళల అభ్యున్నతితోనే సమాజం పురోభివృద్ధి సాధిస్తుంద న్నారు. ఒకనాడు వట్టింటికే పరిమితమైన నేడు కుటుంబ పోషణలో భాగస్వామి అయిందని తద్వారా కుటుంబ అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధిలో కూడా మహిళల భాగస్వామ్యం పెరిగిందన్నారు. మహిళల శక్తి సామర్థ్యాలు సమాజానికి సంపూర్ణంగా ఉపయోగపడితేనే అభివృద్ధి సాధ్యమనే భావనను చాలా మంది ప్రముఖులు వ్యక్తీకరిస్తుంటారని గుర్తు చేశారు. ఎంతో మంది మహిళలు నేడు విధ్యార్థులను విద్యా వంతులుగా తీర్చి దిద్దే పవిత్ర మైన ఆధ్యాపక వృత్తిలో రాణిస్తు సమాజ ఉన్నతి కోసం తమ వంతు పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న సంతోషం వ్యక్తం చేశారు. పాలక వర్గాలు జనాభా ప్రాతిపాదికన మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆమె ఆకాంక్షించారు. సాహెబ్నగ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకల కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ స్వదేశి పాలోజు, ఇన్చార్జ్లు సునీత, సుజాత, పుష్ప, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అధికారిణి శీతల్ చౌహాన్‌కు మహిళారత్న పురస్కారం ప్రదానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ మరియు ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వి బాలక్రిస్టారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం సమావేశ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంటెల్లెక్చువల్స్ ఫోరం వారు అందిస్తున్న ఈ ఏడాది మహిళా రత్న పురస్కార్ 2025 ను తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ శీతల్ చౌహాన్ కు ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి తోపాటు ఇతర అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపికలు, పూలమాల, సర్టిఫికెట్ తో పాటు కిరీటంను బహుకరించి ఘనంగా సత్కరించారు.
మహిళలు విద్యాపరంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం ,టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళ సాధకారలు సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. మహిళలు శారీరకంగా బలహీనులే కావచ్చు కానీ ప్రతిభలో మాత్రం శక్తివంతురాలని అభివర్ణించారు. ప్రముఖ యోగ ట్రైనర్, అడ్వకేట్, జాయ్ ఆఫ్ యోగ డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ యు వి నాగలక్ష్మి మాట్లాడుతూ.. మహిళా అభివృఎద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా దూసుకు వెళ్తున్నారని అందుకు మనందరం ప్రోత్సహించాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్అక్తర్ అలీ ప్రసంగిస్తూ తల్లిగా భార్యగా, కుమార్తెగా, మహిళా పాత్ర మన జీవితాల్లో చాలా కీలకమైనదని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి విద్యాపరంగా ఎలా ఎదిగాను అనేది ఉదాహరణలతో వివరించారు. ఈరోజుఈ స్థాయికి గల కారణం తమ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సూచనలు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కౌన్సిలర్ ఎడ్యుకేషన్ సిబ్బంది, సంస్థ కోఆర్డినేటర్లు సి. రాజేందర్ ముదిరాజ్, కుమారి స్వాఎజన గౌడ్, కుమారి రేసు వైష్ణవి కుమారి యాసిన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా 6 వ అదనపు న్యాయమూర్తి పావని ల తోపాటు సీనియర్,జూనియర్ కోర్టుల న్యాయమూర్తులు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులు పాల్గొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పలువురు మహిళా న్యాయవాదులను సత్కరించారు. కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నటరాజు, కార్యదర్శి యాదయ్య, భారతదేశం మహిళా ప్రతినిధి సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వాన్ని ప్రేమిస్తూనే సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

### -కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్ ఘాట్ శ్రీనిధి కాలని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము త్రయోదశ వార్షిక బ్రహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
ధర్మాన్ని కాపాడడం ఒక్కరి వల్ల సాధ్యపడదని ,హిందుత్వాన్ని ప్రేమిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పై ఉందని కలియుగ వైకుంతధాముడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృాఎష్టంగా భావిస్తున్నాను అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ జగన్ మోహన్ రావు, శ్రీనిధి కాలనీ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, గోపి, మధు సుధన్, రామకృాఎష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చందన ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం -ఆరోగ్యాలను కాపాడుకుందాం శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సమాజ హితం కోరుతు స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రి వర్గాలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసు కోవడం ద్వారా కాలనీల వాసులు, భక్తులు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ సూచించారు. కాలనీల వాసులు, భక్తుల సౌకర్యార్థం శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో చందన హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సతీష్‌కుమార్‌గౌడ్ ప్రారంభించి మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో చందన ఆసుపత్రికి చెందిన నిపుణులు అయిన వైద్యులు పాల్గొని పలు రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందజేస్తారని 8,9 తేదీలలో కూడా ఉచిత వైద్య శిబిరం ఉంటుందని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, మేనేజర్‌కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా.. హై బిజ్ టీవీ ఉమెన్స్ లీడర్ షిప్ అవార్డ్స్ 6వ ఎడిషన్

● అతిథులుగా హాజరైన మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద, ● టీజీఆయిల్ ఫెడ్ ఎండీ షేక్ యాస్మిన్ బాషా, ● వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళామణు లకు పురస్కారాలు, 70కి పైగా అవార్డులు అందజేత




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హై బిజ్ టీవీ ఆధ్వర్యంలో ఉమెన్స్ లీడర్ షిప్ అవార్డ్స కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హెచ్.ఐ.సి.సి నోవాటెల్ వేదికగా దీన్ని నిర్వహించారు. హై బిజ్ టీవీ వరుసగా ఆరో ఏడాది ఈ ప్రోగ్రాంను చేపట్టడం విశేషం..! తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద, టీజీఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. అలాగే డాక్టర్ ప్రీతి అదుసుమిల్లి ఎండీఎస్ (ఫౌండర్ - సిసిరో ఇంటర్నేషనల్ ఏస్తటిక్ అకాడమీ, మిస్టర్స్ ఇండియా క్రౌన్ విన్నర్ సునిత జి కుమార్ (మా రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్), డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి (వైస్ ఛైర్ పర్సన్ - మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ - హైదరాబాద్), డాక్టర్ అపర్ణ (క్లినికల్ డైరెక్టర్, నియోనటాలజీ - కిమ్స్ కడల్స్), ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు.అతివలపై అఘాయిత్యాలు ఆగినప్పుడే వాళ్లు నిజమైన సాధికారత సాధించినట్టవుతుందని నేరెళ్ల శారద తెలిపారు. మహిళలు కెరీర్, ఉద్యోగంతో పాటు నిజ జీవితంలో అనేక రకాల పాత్రలు నిర్వహించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. వాటిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే స్త్రీకి పరిపూర్ణత చేకూరుతుందని చెప్పారు. అతివలకు మహిళా కమిషన్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఇక, అనేక మందిని ఒకే వేదికపైకి చేర్చి హై బిజ్ టీవీ ఉమెన్స్ లీడర్ షిప్ అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమని నేరెళ్ల శారద కొనియాడారు.గృహిణుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు అన్ని కేటగిరీల వారికీ ఈ పురస్కారాలు దక్కాయని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన హై బిజ్ టీవీని అభినందించారు.హై బిజ్ టీవీ ఉమెన్స్ లీడర్ షిప్ అవార్డ్స 6వ ఎడిషన్ లో భాగంగా సరస్వతి బాయి రాఠీని లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ పురస్కారం తో సత్కరించారు. గవర్నమెంట్ సర్వీసెస్ కేటగిరీ లో స్త్రీ నిధి నుంచి ఐదుగురు..ఆయిల్ పామ్ నుంచి ముగ్గురు అవార్డులను స్వీకరించారు. అలాగే మరో ఎనిమిది మందికి కూడా గవర్నమెంట్ సర్వీసెస్ విభాగంలో అవార్డు దక్కింది. మొత్తం 70 మందికి పైగా ఉమెన్స్ లీడర్ షిప్ అవార్డ్స ను అందుకున్నారు. దీనిపై విజేతలు హర్షం వ్యక్తం చేశారు. అతివలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ హై బిజ్ టీవీ ఇలాంటి పురస్కారాలు ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారు : గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:నేడు మహిళలు అన్ని రంగాలలో దూసుకెళ్తూ తమ ప్రతిభను చాటుతున్నారని మౌలాలి డివిజన్ కార్పొరేట ర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకుని ఆమె, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అవనిలో సగం, ఆకాశంలో సగం అంటూ మహిళ సాధికారత దిశగా తీసు కెళ్లడానికి మహిళా దినోత్సవం ప్రారంభమైం దన్నారు. సృష్టికి, జగతికి మూలం స్త్రీ, సహనానికి మారుపేరు స్త్రీ. తల్లిగా, చెల్లిగా, కూతురుగా, భార్యగా, స్నేహితురాలుగా అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ అన్నింటికీ న్యాయం చేస్తుందన్నారు. మారుతున్న కాలానికి అను గుణంగా మహిళల జీవితాల్లో ఎంతో మార్పు వచ్చిందని తెలిపారు. స్త్రీని అబలగా చూసే కాలం పోయిందని, మగవారికి దీటుగా సబల గా ఎదిగిందన్నారు. స్త్రీలు చేయలేని పనులు లేవని నిరూపిస్తూ మహిళలు అన్ని రంగాల లో దూసుకెళ్తూ తమ ప్రతిభను చాటుతుం డడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఒక స్త్రీ చదువుకుంటే నేడు అన్ని రంగాలలో తన ప్రత్యేకతను చాటుకుంటూ విజయభేరి మోగి స్తుందన్నారు. మహి ళలు రాజకీయంగా, సామా జికంగా, ఆర్థికంగా అన్ని విధాలా ఎది గేందుకు ప్రభు త్వాలు చేయు తనిచ్చి ప్రోత్స హిస్తుండటం శుభపరి ణామ న్నారు. మహిళ లు మరింత ఉన్నత స్థితికి చేరాలని ఆమె ఆకాంక్షించారు.

# జిహెచ్ఎంసి సిపీఅర్ఓ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సి పి అర్ ఓ కార్యాలయం లో పనిచేస్తున్న మహిళల ఉద్యోగులను సి పి ఆర్ఓ మొహమ్మద్ ముర్తుజా, పీ అర్ ఓ విజయలక్ష్మి కలిసి మహిళ ఉద్యోగులను శాలువా తో సన్మానించి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆఫీస్ ఏ ఎం శారద,ఆఫీస్ సూపరింటెండెంట్ లు శైలజ, సక్కుబాయి పద్మ, మహేశ్వరి, కొత్తగా జూనియర్ అసిస్టెంట్ నియామకం అటున కుమారి వైష్ణవీ రెడ్డి, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ లత, ఉమా , తదితరులకు శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఫోటో గ్రాఫర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రోహిత్ టైపిస్ట్ శ్రీనివాస్ ఆనంద్ ఓ యస్ లు నర్సింగ్, రమేష్, అంజయ్య, సింగ్, తదితరులు పాల్గొన్నారు

# అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తన శాయశక్తులా కృషి చేస్తున్నానని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మౌలాలి డివిజన్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో 28 లక్షల రూపాయల జీహెచ్ఎంసీ నిధులతో చెపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..మౌలిక సౌకర్యాలు కరువై వివిధ కాలనీలలో ప్రజలు పడుతున్న ఇబ్బం దులను గుర్తించి, జీహెచ్ఎంసీకి ప్రతిపాదన లు పంపి, అధికారుల సహకారంతో ఆయా అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకుని వస్తున్నానని ఆమె తెలిపారు. మౌలాలి డివి జన్ సమగ్రాభివృ ద్ధికి ఎంతో సహకరిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులకు ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, విఘ్నేశ్వర కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్, స్థానికులు బాలరాజు, సత్యనారాయణ గౌడ్, బళ్లారి వెంకటేష్, కుంభాల వేణుగోపాల్, భగవంతు రెడ్డి,వేణుగోపాల్ నేత, సందీప్ గౌడ్, పులి వేణు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

# నేడు నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బీహెచ్ఈఎల్ జంక్షన్ దగ్గర ఫ్లై ఓవర్ నిర్మించనుంది. ఈ నేపథ్యంలో ఈ పనులకు ఆటంకం కలగకుండా ఎన్.హెచ్.ఎ.ఐ వినతి మేరకు అక్కడున్న జలమండలి పీఎస్సీ పైపులైన్ ను వేరే చోటకి మార్చనున్నారు. బీహెచ్ఈఎల్ ఫ్లై వద్దనున్న 1500 ఎంఎం డయా పైపులైన్ కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఇవి మార్చి 8 శనివారం ఉదయం 6 గంటల నుంచి అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు★ జరగనున్నాయి. దీంతో ★ఈ 12 గంటల పాటు★ కింద పేర్కొన్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల నీటి సరఫరాలో అంతరాయం మరికొన్ని చోట్ల లో-ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుంది. **★అంతరాయం ఏర్పడే ప్రాంతాలు** : 1. ఓ అండ్ ఎం డివిజన్ - 6 : ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్. 2. ఓ అండ్ ఎం డివిజన్ - 9 : కేపీహెచ్బీ కాలనీ, కూకట్ పల్లి, మూసాపేట్, జగద్గిరిగుట్ట. 3. ఓ అండ్ ఎం డివిజన్ - 17 : ఆర్సీపురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్. 4. ఓ అండ్ ఎం డివిజన్ - 22 : దీప్తి శ్రీ నగర్, బీరంగూడ, అమీన్ పూర్, నిజాంపేట్. కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# పినాకిని మహిళా స్ఫూర్తి పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :మహిళలు మహా రాణి లాగా ఇప్పుడు అన్నిరంగాల్లో ఏలుతున్నారని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. కోటపాటి ఫౌండేషన్ మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా స్ఫూర్తి అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్ని గౌరవించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర బి జె.పి.జనరల్ సెక్రటరి కొల్లి మాధవి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీల పాత్ర పెరుగుతూ వచ్చి, వివిధ వేదికలు మహిళా దినోత్సవాలకు స్థానం కల్పించాయని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 'మహిళా స్ఫూర్తి అవార్డు' గ్రహీతలు డాక్టర్ సృజన(మోడల్), మంతెన శాంతి కుమారి(హైకోర్టు లాయర్), డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి (రచయిత్రి), కేతా శ్రీ దివ్య రెడ్డి (గోల్డ్ మెడలిస్ట్), అరుణ జ్యోతి (సమాజ సేవకురాలు), బుక్కపట్నం రమాదేవి (కవయిత్రి), కోకిల సుజాత (రచయిత్రి), ఉప్పు అంబిక (ఉపాధ్యాయురాలు), మమత (సోషల్ వర్కర్) లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్ రావు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, వి.కె.వి ఫౌండేషన్ ఫౌండర్ ఓరుగంటి కృష్ణవేణి, నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ రాధా కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, కోటపాటి మురళి, కేతా సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, సభ్యులు జొన్నలగడ్డ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన చంపాపేట్ టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఊరుకొండ రమాదేవి , నర్మదలు **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# జలమండలిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## అతిథిగా పాల్గొన్న ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ అనిత






హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉస్మానియా ఆసుపత్రి వైద్యురాలు ఎం.అనిత (రిటైర్డ్ గైనకాలజిస్ట్) గౌరవ అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బోర్డు మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అటు ఇంట్లో, ఇటు బయట రెండు చోట్లా పనిచేయడం మహిళలకే చెల్లిందన్నారు. ఇంకా జలమండలి లాంటి అత్యవసర శాఖలో పనిచేయడం ఇబ్బందికరమని, అయినా కూడా సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. బోర్డులో కొత్తగా రికట్ అయిన మహిళా ఉద్యగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం అంత ఆషామాషీగా రాలేదని.. ఎంతో మంది సామాజిక సంస్కర్తల వల్ల వచ్చిందని తెలిపారు. వారి హక్కులను సమర్థంగా వినియోగించుకుని ఎదగాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ అనిత మాట్లాడుతూ.. ఉద్యోగం చేసే మహిళలు జాబ్ తో పాటు కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అటు ఉద్యోగ జీవితాన్ని, ఇటు వ్యక్తిగత జీవితాన్ని రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవాలని సూచించారు. ఈ హడావుడిలో ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మరో గౌరవ అతిథిగా వచ్చిన వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. మహిళల హక్కులకు వ్యతిరేకంగా జరిగే వాటిపైన పోరాటం చేయాలన్నారు. జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. సీజీఎంలు అబ్దుల్ ఖాదర్, నారాయణ, చంద్రజ్యోతి, జీఎంలు సుగంధిని, సరస్వతి, అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, ప్రతినిధులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే 'సురభి వారధి ఫౌండేషన్' ధ్యేయం: డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సామాజిక సేవే 'సురభి వారధి ఫౌండేషన్' ఏకైక ధ్యేయమని ఆ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు అన్నారు. గురువారం రాత్ర ఆయన తన సతీమణి డాక్టర్ హేమలతతో కలిసి సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఆశ్రీత బాయ్స్ హోమ్ లో ఉంటున్న 40 మంది పిల్లలకు పేద మరియు అనాథ విద్యార్థులకు రూ 5000 విలువైన కిరాణా సరుకులు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు, డాక్టర్ హేమలత మాట్లాడుతూ...ఆశ్రమ నిర్వాహకులు అభ్యర్థన మేరకు సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ తరవున రూ 5000 విలువైన కిరాణా సరుకులు అందచేసినట్లు చెప్పారు. ఇందులో 40 కిలోల బియ్యం, ఆయిల్ 5 కేజీ, షుగర్ 5 కేజీ, పల్లీలు 5 కేజీ, చుడువా 5 కేజీ, ఉప్మా రవ్వ 5 కేజీ, సేమియా 5 కేజీ, మరమ రాలు 10 ప్యాకెట్స్ తదితర సరుకులను పంపిణీ చేసినట్లు వారు చెప్పారు. పేదలను ఆదుకోవడంలో తమకు ఎంతో సంతృప్తి లభిస్తుందన్నారు. ఇందులో భాగంగానే గత దశాబ్ద కాలంగా నిరంతరం సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పా రు. తాము చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు తమ సొంత డబ్బులతో పాటు, పలువురు దాతలు అందచేసే ఆర్థిక సహాయం అందచే స్తుంటారన్నారు. పేదలకు సహయపడటంలో సురభి వారధి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముం దు వరుసలో నిలుస్తుందని వారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ సొంత డబ్బులు వెచ్చించి, పేదలకు నిత్యా వసర సరుకులు పంపిణీ చేశామని తెలిపా రు. ఆడంబరాలకు పోయి డబ్బులను వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ పేదలకు ఉపయో గపడుతున్న ఇలాంటి కార్యక్రమాలకు తమ సేవా సంస్థకు ఆర్థిక చేయూతను అందించా లని కోరారు. దాతలు అందచేసే ఆర్థిక సహా యం అనాథ పిల్లలకు, వృద్ధాశ్రమాలకు, మాన సిక, శారీరక వికలాంగులకు, వైద్యం కోసం సరైన సౌకర్యాలు లేని వారికి, పేద విద్యార్థుల చదువుకు ఎంతో ఉపయోగ పడు తుందన్నారు. మానవత్వంతో ప్రతి ఒక్కరూ స్పందించాలని డాక్టర్ కామేశ్వరరావు,డాక్టర్ హేమలత కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్చార్జ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రిగా, కిషన్ రెడ్డి, బిజెపి, తెలంగాణకు చేసిన మేలేమిటో వెల్లడించాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ.

సైఫాబాద్/ మేజర్ న్యూస్ : ఆదివాసి ప్రజల హక్కులను కాలరాస్తూ, ఏజెన్సీ ప్రాంతాల్లోని కనిజ సంపద ను గుజరాత్ వ్యాపారులకు కట్టబెట్టడానికి ప్రధాని మోడీ సలహా మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నడుచుకుంటున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు. సైఫాబాద్ లోని శ్రీ చక్ర కన్వెన్ షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి బచావో, తెలంగాణ బచావో అన జి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు పిలువునివ్వడం సిగ్గుచేటన్నారు. ఆయన రెండుమార్లు కేంద్ర మంత్రిగా, తెలంగాణ అభివృద్ధికీ ఎన్ని వేల కోట్ల రూపాయల కేంద్రం నుండి కేటాయిప చేసారో ప్రజలకు తెలియజేయాలాన్నారు. తెలంగాణ రైతులకు, నిరుద్యోగులకు, నిరుపేదలకు గాని ఏ విధమైన కేంద్ర ప్రభుత్వసాయం అందించారో మొదట లెక్కలు చెప్పి ఆ తర్వాత కిషన్ రెడ్డి బిజెపి బచావో అనే పదాన్ని వాడుకుంటే సబబుగా ఉంటుందని ఏద్దేవా చేశారు. డ్రామా కంపెనీలో వేషం వేసుకున్నట్టు పెదవులకు రంగులేసుకుని చెవులకు రింగులు పెట్టుకొని నాటకాలు ఆడడం వ వానే సుకోవాలని మాల మహానాడు సలహ ఇస్తుందన్నారు.



దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మేసిన బిజెపి కన్ను తెలంగాణ మీద పడిందని,అందులో భాగంగానే ఆదివాసులను అడవుల నుండి బలవంతంగా తరిమేస్తూ, వారిని నిర్దాక్షిణ్యంగా చంపేస్తూ, అడవిలో ఉన్నటువంటి అత్యంత విలువైన సంపదను, తమ పార్టీ నేతలైన ఆదాని, అంబానీ, లాంటి గుజరాత్ వ్యాపారులకు అమ్మడానికి మాత్రమే కిషన్ రెడ్డి ఈ కొత్త నాటకాన్ని తెరలేపారని స్పష్టం చేసారు.కిషన్ రెడ్డి రిపబ్లిక్ డే, జనవరి 26 రోజున, కావాలని భారత మాతకు హారతి అని పిలువు ఇచ్చి, భారత రాజ్యాంగాన్ని అవమానించారని గుర్తు చేశారు. దేశం లోని, విలువైన కనిజాలను తమ పార్టీ కి వేల కోట్లు ఇస్తున్న గుజరాత్ వ్యాపారుల కు మేలు చేయడంలో భాగంగా, నేడు తెలంగాణా అడవులు, ఆదివాసీ ప్రజల పైన అయన అయన పార్టీ కన్నేసిందన్నారు. నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్ ఇద్దరు ప్రభుత్వం ఆస్తులు తెగ నమ్మడంలో సుశక్షి తులని, తెలంగాణా అడవుల నుండి ఆదివాసీ ప్రజలను బలవంతంగా కాలి చేయిస్తున్నారని ఆదివాసీలు వినడం లేదు కాబ్బట్టి వాళ్ళను వివిధ కారణాలతో చంపేస్తు న్నారని ఆరోపించారు.రాబోవు ఎన్నికల్లో ప్రజలు బీజేపీకీ తగిన గుణపాఠం నేర్పాలని పిలువు నిచ్చారు.

# శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ హిందీ పాటల ఆల్బమ్ ఆవిష్కరణ

## మను జ్యోతి ఆశ్రమ సభ్యుల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 9 న సేవాలాల్ బంజారా భవన్, బంజారాహిల్స్ లో ఓంకార స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత గీతాయన్ అనే హిందీ పాటల ఆల్బమ్ ను ఆవిష్కరిస్తున్నామని మను జ్యోతి ఆశ్రమ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆశ్రమ సభ్యులు కే రవీందర్, జయప్రకాష్, ప్రవీణ్ కుమార్, బి రవి, జఫీలు మాట్లాడారు.. తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలి జిల్లాలో శ్రీమన్నారాయణ శ్రీ లహరి కృష్ణ మనుజ్యోతి ఆశ్రమమును స్థాపించి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ అధ్యక్షులు శ్రీ డి ఉపాజ్ నవరాజ ఆధ్వర్యంలో వేద శాస్త్రముల సారాంశమును పాటల రూపంలో రూపొందించినట్లు చెప్పారు. ఈ పాటలను వివిధ రాష్ట్రాలలో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నగరంలో బంజారాహిల్స్ ,రోడ్ నెంబర్ 10 నందు ఉన్న సేవాలాల్ బంజారా భవన్లో సాయంత్రం 5 గంటలకు ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ,సుప్రసిద్ధ గాయకులు, పద్మశ్రీ అనూప్ జలోట, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అహల్య మిశ్రా ,గజల్ గాయకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మరియు ఇతర ఆధ్యాత్మికవేత్తలు, కవులు, గాయకులు పాల్గొంటున్నారని చెప్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు ,తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. వివరాల కోసం ప్రవీణ్ 9 8 4 9 3 4 2649, 986687 1975 నంబర్ ను సంప్రదించాలని వెల్లడించారు

## సమాజ అభ్యున్నతికి మహిళల కృషి అనిర్వచనీయం

-టిజిపిసిబి సభ్య కార్యదర్శి జి.రవి



సనత్ నగర్,మేజర్ న్యూస్: సమాజ అభ్యున్నతికి మహిళలు చేస్తున్న కృషి అనిర్వచనీయం అని టిజిపిసిబి సభ్య కార్యదర్శి జి.రవి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సనత్ నగర్ లోని టిజిపిసిబి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన సభ్య కార్యదర్శి రవి మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు.ఓ చేతితో ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ మరో చేతితో సమాజంలో తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న ఘనత వారికే దక్కుతుందన్నారు.దేశ ప్రగతి పథంలో వారి పాత్ర అమోఘమైనదిగా కొనియాడారు.నిర్ణయాలు తీసుకోవడంలో, సమస్యల పరిష్కారంలో వారి అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యం సంతరించుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టిజిపిసిబి టెక్నికల్,సైంటిఫిక్, అడ్మినిస్ట్రేటివ్, అకౌంట్స్ విభాగాల మహిళా ఉద్యోగులు, రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



లేఖిని రచయితల వేదిక ఆధ్వర్యం లో రవీంద్ర భారతి లో మహిళా దినోత్సవం నిర్వహించారు.కాంగ్రెస్ నేత పుష్పలీల ; పొత్తూరి విజయ లక్ష్మి ;ఆలూరి విజయ లక్ష్మి ; అమృత లత ; విజయ దుర్గ అతిథులుగా హాజరయ్యారు.మాతృ దేవో భవ పురస్కారాలను పలువురు రచయితలకు ప్రధానం చేశారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**







నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృఎద్ధి చెందుతుందని, మహిళ సాధికారత దేశానికి ఎంతో అవసరమని, కుటుంబ అభివృఎద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం నిజాంపేట్ లోని సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే సమాజాభివృఎద్ధి సాధ్యమని, ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇళ్ళు మాత్రమే అభివృఎద్ధి చెందుతుందని, అదే ఒక మహిళ చదువు ఆ కుటుంబంతో పాటు సమాజాభివృఎద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించినవుడే దేశాభివృఎద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్, గాజుల సుజాత, విజయలక్ష్మీ, నాయకులు సాంబశివా రెడ్డి, ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డివిజన్ అభివృఎద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డిపి అండర్ హెచ్ సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని అన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోవు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృఎషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల జేఏసీతోనే ప్రభుత్వ సంస్థల బలోపేతం

- రాష్ట్రంలో 10,954 జీపీఓల నియామకానికి క్యాబినెట్ ఆమోదం
- కొత్త డివిజన్‌లు, మండలాలకు 361 పోస్టుల మంజూరు
- 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు సైతం ఆమోద ముద్ర
- సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డిలను సన్మానించిన డీసీఏ, టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యోగుల జేఏసీతోనే రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల బలోపేతం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ సంఘాల నేతలు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం కొత్త పోస్టుల మంజూరు చేస్తూ ఉందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్ గురువారం ఆమోద ముద్ర వేయడానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కృషి ఫలితమేనన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం రేవంతడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులకు, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డిలకు సన్మాన కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వైస్ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాతచౌహాన్, కోశాధికారి మల్లేశం, సీసీఎల్ఏ అధ్యక్షులు రాంబాబు, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దర్శన్‌గౌడ్ తదితరులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ నిర్ణయంతో రెవెన్యూ శాఖ బలోపేతంతో పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు, ప్రజలకు మరింత చేరువ అవుతాయన్నారు. దూరాభారం తగ్గుతుందన్నారు. సేవలు వేగంగా అందుతాయన్నారు. ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సీసీఎల్ఏలో మహిళా దినోత్స వేడుకలను తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, డిప్యూటీ కలెక్టర్ల సంఘం, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, సీపీఎస్, తదితర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డిలు హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల ల 29వ పెళ్లిరోజు సందర్భంగా వారిని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి మాజీ చైర్మన్ నల్ల రఘు మా రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# మా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**పులిపాటి రాజేశ్ కుమార్‌కు గంగపుత్ర సంఘం ప్రతినిధుల వినతి**



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గం, దూద్ బౌలి లో అలియాబాద్ గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కాంగ్రెస్ పార్టీ నేత పులిపాటి రాజేశ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ భేటీలో గంగపుత్ర సంఘం ప్రతినిధులు వారి సంఘం సమస్యలను పులిపాటి రాజేశ్ కుమార్ కు తెలియజేశఆరు. అలియాబాద్ పరిసర ప్రాంతాల్లో వారి జనాభా ఎక్కువ ఉన్న చోట వారు స్థానిక సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం వద్ద ప్రయత్నం చేయాలని పులిపాటి రాజేశ్ కుమార్ ను వారు కోరారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం ప్రతినిధులకు పులిపాటి రాజేశ్ కుమార్ హామీ ఇస్తూ మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని, వాటిని ప్రభుత్వానికి తెలియజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలియబాద్ గంగాపుత్ర (బెస్టా) సంఘం ప్రతినిధులు దార్వాలీ కృఎష్ణ (అధ్యక్షుడు), పల్లెలా పుర్షోతం (ప్రధాన కార్యదర్శి), ఆనందేశి ప్రవీణ్ (ఉపాధ్యక్షుడు) ఆనందేశి అర్జున్ కుమార్ (ముఖ్య సలహాదారులు) గుంటి బసంత్ రావు (ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్) ఎ వి గ్యానేశ్వర్ (అదనవు ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
అల్వాల్, ఉప్పల్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 2025 పదవ ఎడిషన్

## 2025లో ఆవిష్కరణలకు కీలక ఇతివృత్తాలుగా మేక్ ఇన్ ఇండియా, టెక్నాలజీ ఫర్ గుడ్ ఎమర్జ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ :మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్(ఎంఐఎఫ్),భారతదేశంలో ప్రభావవం తమైన ఆవిష్కరణలను నడిపించడంలో అగ్రగామి, తన ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 10వ ఎడిషన్ను జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో విజయవంతంగా నిర్వహించింది. వ్యాపార, సామాజిక ప్రభావ నిపుణుల నేతృాఎత్వం లోని రెండు కఠినమైన జ్యూరీ రౌండ్ల ద్వారా ఏడుగురు మార్గదర్శక ఆవిష్కర్తలను ఎంపిక చేసి సత్కరించారు.వ్యాపార సామాజిక రంగాలలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికే ఈ వేడుక లో,1,000కి పైగా ఎంపిక చేసిన అగ్రగామి ఆవిష్కర్తలు ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకున్నారు .వ్యాపార విభాగంలో విజేతల్లో,ఆస్ట్రోమ్ టెక్నాలజీస్ భారతదేశపు మొట్టమొదటి వాణిజ్య ఇ-బ్యాండ్ స్పెక్ట్రం ద్వారా గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు వైర్లెస్ టెలికమ్యూనికే షన్ సేవలను విస్తరించడంలో ముందంజ, చార టెక్నాలజీస్ అరుదైన-భూమి అయస్కాంత రహిత విద్యుత్ మోటార్ వ్యవస్థలను అభివృాఎద్ధి చేయడం ద్వారా ఈవి లు ,పారిశ్రామిక యంత్రాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇంద్ర వాటర్ వికేంద్రీకృాఎత, మాడ్యులర్ వాటర్ ట్రీట్మెంట్ సిస్టమ్ ద్వారా పారిశ్రామిక మురుగు నీటి శుద్ధికి ఆవిష్కరణాత్మక పరిష్కారం. స్కైరూట్ ఏరోస్పేస్ ప్రపంచ ఉపగ్రహ ఆపరేటర్లకు ఖర్చుతో కూడుకున్న, ఆన్-డిమాండ్ యాక్సెస్ కల్పించడం ద్వారా అంతరిక్ష రంగంలో గేమ్-చేంజర్. ఈ ఆవిష్కరణలు దేశ పరిశ్రమల భవిష్యత్తును కొత్త ఉత్పాఎష్టత స్థాయికి తీసుకెళ్లేలా చేస్తాయి. సామాజిక విభాగంలో, అస్సిస్టెక్ ఫౌండేషన్ వినూత్న వైకల్య సాంకేతిక స్టార్టప్లను అభివృాఎద్ధి చేస్తుంది, రాకెట్ లెర్నింగ్ అంగన్వాడీ కార్మికుల నైపుణ్యాన్ని పెంచడంపై దృాఎష్టి సారించి అట్టడుగు స్థాయిలో బాల్య విద్యను మెరుగుపరుస్తుంది. పీపుల్స్ ఆర్కైవ్ ఆఫ్ రూరల్ ఇండియా డిజిటల్ ఆర్కైవ్ ద్వారా గ్రామీణ భారతదేశ కథలను సంరక్షిస్తుంది. ప్రపంచవ్యాప్తం గా డిజిటల్ చెల్లింపులను ప్రజాస్వామ్యీ కరించి నందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పిసిఐ) గ్లోబల్ గేమ్-ఛేంజర్ అవార్డును గెలుచుకుంది. హర్ష్ మారివాలా, ఛైర్మన్, మారికో లిమిటెడ్ వ్యవస్థాపకుడు, మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇలా అన్నారు,భారతీయ ఇన్నోవేషన్ ఐకాన్లను నిజంగా ప్రత్యేకంగా చేసేది ఏమిటంటే, వారి పరిశ్రమలు ఇంకా అభివృాఎద్ధి ప్రారంభ దశలో ఉన్నప్పుడు ఆవిష్కర్తలను గుర్తించి గుర్తించే సామర్థ్యం. గత తొమ్మిది ఎడిషన్లలో, 70 మంది విజేతలతో,80% కంటే ఎక్కువ మంది ఆవిష్కర్తలు భారతదేశంలో అర్థవంతమైన సామాజిక-ఆర్థిక లేదా పర్యావరణ ప్రభావాన్ని సృాఎష్టించే వారి కాల పరీక్షలో నిలబడ్డారని మేము గర్విస్తున్నాం .ఉత్పత్తుల సృాఎజనాత్మకతను వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 2025 విజేతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమిత్ చంద్ర,చైర్పర్సన్, గవర్నింగ్ కౌన్సిల్,మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ మాట్లాడుతూ మా దీర్ఘకాల నిబద్ధత మేము అవార్డుల పదవ ఎడిషన్ లో ఉండటం ద్వారా స్పష్టమవుతుంది. ఎంఐఎఫ్ యొక్క ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్ల కొత్త గుర్తింపుతో,గేమ్-చేంజింగ్ ఆలోచనలను ప్రోత్సహించే ఈ నిబద్ధతను మేము మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను అవకాశంగా మార్చడం: ఒక సహకార సుస్థిర భవిష్యత్తు అనే అంశంపై ప్యానెల్ చర్చ ఈ కార్యక్రమంలో ఆకర్షణగా నిలిచింది. వృాఎత్తాకార ఆర్థిక వ్యవస్థలను ప్రోత్సహించడానికి ఎఫ్ఎంసిజి రంగానికి సహకార వ్యూహాల కోసం చర్చ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో ప్రభా నరసింహన్, మేనేజింగ్ డైరెక్టర్, కోల్గేట్ పామోలివ్ (ఇండియా)లిమిటెడ్, మసూద్ మాలిక్,మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సిఇఒ,రీ సస్టైనబిలిటీ లిమిటెడ్తో కూడిన ప్యానెలిస్టులు,అనుభా భోంస్లే, వ్యవస్థాపకుడు, సురంజనా ఘోష్, మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ హెడ్ లు ఆవిషర్కరణల పై మాట్లాడారు.

# మీ ఆరోగ్యమే కుటుంబ మహాభాగ్యం,

## మహిళలు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలి, కామినేని ఆస్పత్రి సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ మేనక, మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్యాకేజ విడుదల




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహిళల ఆరోగ్యమే కుటుంబానికి మహాభాగ్యం అవుతుందని,ఇంట్లో మహిళలు ఒంట్లో బాగోలేదని పడుకుంటే ఇల్లంతా అస్తవ్యస్తం అయిపోతుందని, అందువల్ల ప్రతి ఒక్క మహిళా తమ ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపిస్తూ ఎప్పటికప్పుడు తమ వయసుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ బి.మేనక సూచించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో మహిళల కోసం ఒక ప్రత్యేక ప్యాకేజిని ఆమె శుక్రవారం ఆవిష్కరించారు.మార్చి నెల మొత్తం అమలులో ఉండే ఈ ప్యాకేజి కేవలం మహిళలకు మాత్రమేనని, అన్ని వయసుల వారు తమకు అవసరమైన వైద్య పరీక్షలను ఈ ప్యాకేజి లో చేయించుకుని తమ ఆరోగ్య సంబంధిత విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మేనక ఈ సందర్భంగా సూచించారు. ప్యాకేజి వివరాలు:20 ఏళ్ల లోపువారికి.. రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్ ఉంటాయి. వీరికి రూ. 1870 విలువ చేసే ఈ పరీక్షలను రూ. 999కే, 21 నుంచి 30 సంవత్సరాల లోపువారికి..: రాండమ్ బ్లడ్ షుగర్, సీబీపీ, సీరం క్రియాటినైన్, యూరిన్ రొటీన్, గైనకాలజీ కన్సల్టేషన్తో పాటు రొమ్ము పరీక్ష, పాప్స్మియర్, డైటీషియన్ వీరికి రూ. 2,700 విలువ చేసే పరీక్షలను రూ. 1499,31 నుంచి 40 ఏళ్ల లోపువారికి రూ. 3,490 విలువ చేసే ఈ పరీక్షలను రూ. 1999,41 నుంచి 50 ఏళ్లలోపు వారికి: రూ. 7,230 విలువ చేసే ఈ పరీక్షలను రూ. 2499,51 సంవత్సరాలు దాటినవారందరికీ రొటీన్.. టీసీహెచ్, మమ్మోగ్రామ్, అల్ట్రాసౌండ్ (అబ్డామిన్, పెల్విస్), ఈసీజీ, జెనెటిక్ స్పెషలిస్టు కన్సల్టేషన్ రూ. 7720 విలువ చేసే ఈ పరీక్షలను రూ. 2,999,ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కన్సల్టెంట్ గైనకాలజిస్టు, సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ అర్చన దినేష్ బిడ్ల, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు, సంతానసాఫల్య నిపుణురాలు డాక్టర్ ఎ.ప్రసన్న లత, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది

## మనమందరం తోడుగా ఉండాలి - హబీబా సుల్తాన పిలుపు

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో అధిక శాతం మహిళలు భాగస్వాములు అవుతు తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరముందని బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లైట్హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో కొమరం భీం కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హబీబా సుల్తాన మహిళలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు ప్రతీ సంక్షేమ పథకాల అమలులో ముందగా మహిళలకు అవకాశం ఇస్తుందన్న సత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని గుర్తు చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు పరేడ్ గ్రౌండ్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న బహిరంగ




సభకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావాలని సుల్తాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ సర్కిల్ 19 యూసిడి అధికారి వెంకట కిషన్ రావు, లైట్ హౌస్ కమ్యూనిటీస్ సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఓ స్ఫూర్తి ప్రదాత కావాలి

## -ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ సీఐ సైదులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రతి మహిళ ఓ స్ఫూర్తి ప్రదాత కావాలని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ సీఐ సైదులు ఆకాంక్షించారు.ట్రాఫిక్ పోలీసు స్టేషనులో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్టేషనులోని మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ సైదులు మాట్లాడుతూ అకుంఠిత దీక్ష,పట్టుదల, ఆత్మస్థైర్యంలో నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషనులో విధులు నిర్వహిస్తున్న మల్లీశ్వరి జీవితం కూడా స్ఫూర్తిప్రదాయకమైనదని పేర్కొన్నారు. ఇరవై సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయిన ఆమె కుటుంబ బాధ్యతలను భుజానెత్తుకున్నారన్నారు.కుమారుడిని మెకానికల్ ఇంజనీరింగ్ చదివించి ప్రభుత్వ అధికారిగా నిలబెట్టారని పొగిడారు.అలాంటి మహిళల జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరె కటిక హిందూ శ్మశాన వాటిక సొసైటీలో నెలకున్న సమస్యలను పరిష్కరించండి సారూ....!-పి.సురేష్‌కుమార్



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః జి య ా గ ా డ ఇమాంపురా-సంజయ్‌నగర్ ఖాళీ స్థలంలో (పురానాపూల్ మూసీ బైపాస్ రోడ్డులో) గత 200 ఏళ్లుగా కొనసాగుతున్న అరె కటిక హిందూ శ్మశాన వాటికలో గత చాలా ఏళ్లుగా ముళ్ళ చెట్లు,పిచ్చి మొక్కలు పేరుకపోవడం,పగలు పేకాటగాళ్లు తిష్ట వేయడం, చీకటిలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగే అవకాశం ఉన్నందున తమ కులానికి చెందిన శ్మశాన వాటికలో విచ్చలవిడిగా పెరిగిపోయిన ముళ్ళ చెట్లను,పిచ్చి మొక్కలను తొలగించి, శ్మశాన వాటిక ప్రహారీగోడచుట్టూ వీధి దీపాలను అమర్చి,ఓ బోర్‌వెల్‌ను వేసి,శ్మశాన వాటికలో మౌళిక వసతులు కల్పించేందుకు తగిన చొరవ తీసుకోవాలని అరె కటిక హిందూ శ్మశాన వాటిక సొసైటీ అధ్యక్షులు పి. సురేష్‌కుమార్ జి.హెచ్.ఎం.సి. ఖైరతాబాద్ జోనల్ కమీషనర్‌ను కోరారు. అప్పట్లోనే, తమ కులానికి చెందిన శ్మశాన వాటికకోసం నాలుగు,ఐదు ఏకరాల స్థలంలో శ్మశాన వాటిక కొనసాగుతుండేదని, సువిశాలమైన స్థలం చాలా మేరకు కబ్జాలకు గురిఅయి,ప్రస్తుతం 3,475 గజాల స్థలం మాత్రమే మిగిలి ఉందని, ఈ స్థలాన్ని కాపాడుకోడానికోసం తమ సొసైటీవారు అంతాకల్సి శ్మశాన వాటిక చుట్టూ ప్రహారీగోడను నిర్మించి, స్థలాన్ని పరిరక్షించుకుంటున్నామన్నారు. ఇప్పటికే తమ శ్మశాన వాటికలో విచ్చలవిడిగా పెరిగిన ముళ్ళ చెట్లు,పిచ్చిమొక్కలవల్ల,పురాతమైన సమాధులుకూడ కనిపించలేక పోతున్నాయని,ఒకవేళ ఏవరైనా ఆకస్మాత్తుగా చనిపోతేకూడ,శవాన్ని పూడ్చిపెట్టడానికికూడ ఎంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. గత రెండు శతాబ్దాలనుంచి నేటివరకుకూడ తమ కులానికి చెందిన శ్మశాన వాటికలోనే ఏవరైనా చనిపోతే, ఇక్కడే శవాన్ని పూడ్చిపెట్టి,అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని, ఆ సమయంలో శ్మశాన వాటికలో తగిన మౌళిక సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన వాపోయారు. శ్మశాన వాటికలో ముళ్ళచెట్లు,పిచ్చి మొక్కలు ఉండడంవల్ల తాగుబోతులు చెట్ల మధ్యనే మద్యం బాటిళ్లను తీసుకుని,అక్కడే తాగి,బాటిళ్ళను పగులగొట్టి వెళ్ళిపోతున్నారని,అంత్యక్రియలకోసం వచ్చిన వారికి మద్యం బాటిళ్ళ గాజు ముక్కలు కాళ్ళకు కుచ్చుకున్న సంఘటనలుకూడ గతంలో ఎన్నో చోటుచేసుకున్నాయన్నారు. తమ శ్మశాన వాటిక స్థలంలో నెలకున్న అన్ని సమస్యలను బల్దియా ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ మానవతాధృక్పథంతో వెంటనే స్పందించి, శ్మశాన వాటిక స్థలంలో మౌళిక సదుపాయాలకల్పనకు తగిన చొరవ తీసుకుని, సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని శ్మశాన వాటిక అధ్యక్షులు పి. సురేష్‌కుమార్ కోరారు.

# నైపుణ్యాల పెంపుదలే శ్రీరామ రక్ష

## గీతం ఇండస్ట్రియల్ కాంక్లేవ్ 2.0లో వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణుల సూచన









హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:పెరుగుతున్న ఆటోమేటెడ్ ప్రపంచంలో సందర్భోచితంగా ఉండటానికి నిరంతర నైపుణ్యాల పెంపుదల, పునఃనైపుణ్యాలతో పాటు మార్పును అందిపుచ్చు కోవడం తప్పనిసరని వర్ధమాన ఇంజనీర్లకు పరిశ్రమ నిపుణులు స్పష్టీకరించారు. పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించాలనే యోచనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) గీతం ఇండస్ట్రీ కాంక్లేవ్-2.0ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశం లో ప్రముఖ పరిశ్రమల నాయకులు, యువ నిపుణులను ఒకచోట చేర్చడమే గాక, విద్యా సంస్థ-కార్పొరేట్ ప్రపంచం మధ్య అభివృద్ధి చెందుతున్న బంధం మరింత బలపడేందుకు ప్రయత్నించింది. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉన్నతాధికారి కె.విజయ్ దత్, ఎట్ నెస్ట్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్య నిర్వహణాధికారి సీహెచ్. నెహ్రూ బాబు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. పరిశ్రమ-విద్యా సంబంధాలను బలోపేతం చేయవలసిన అవసరాన్ని విజయ్ నొక్కి చెబుతూ, అత్యాధునిక సాంకేతికతతో పనిచేస్తున్న యంత్రాలను వీక్షించేందుకు గాను గీతం విద్యార్థులు ఆర్డినెన్స్ ఫ్యాకర్టీని సందర్శించాలని ప్రోత్సహించారు. విద్యార్థులు మార్పును స్వీకరించాలని, వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కార మనస్తత్వాన్ని అలవరచుకోవాలని నెహ్రూ సూచించారు. స్థిరమైన సంస్థలు నిర్మించంలో పర్యావరణ, సామాజిక, పాలన (ఈఎస్జీ) సూత్రాల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమ నిపుణులతో మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. ఆటోమేషన్ టు ఆగ్మెంటేషన్: మానవ-కేంద్రీకృత వ్యూహాలు, క్రతిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వాతావరణం అనే అంశంపై రాఘవేంద్ర అభిషేక్ (అడోబ్), శుభం త్రిపాఠి (అటోస్ సింటెల్), నెహ్రూ బాబు (ఎట్ నెస్ట్), ఆదిత్య ఉమాకాంత్ (వెరిజోన్) తమ దృక్పథాలను సదస్యులతో పంచుకున్నారు. ఏఐ పరిశ్రమలను మారుస్తుంది కానీ, మానవ పాత్రలను భర్తీ చేయదని, ఆ మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైన వారికి మాత్రమే కొంతమేర నష్టం చేకూర్చవచ్చన్నారు. వేగంగా మారు తున్న సాంకేతికత ప్రపంచంలో సందర్భోచితంగా ఉండాలని, మార్పును అందిపుచ్చుకునేలా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇండస్ట్రీ 5.0: స్మార్ట్ తయారీ యుగంలో మానవ-కేంద్రీకృత ఆవిష్కరణ అనే అంశంపై కేసీ మోహన్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ), అంకిత గుప్తా (కిర్లోస్కర్), సత్యపాల్ రెడ్డి గట్ల (లెన్స్ కార్ట), వెంకటేష్ నరసింహన్ (సిలికాన్ ల్యాబ్స్), సి.వెంకట సాయి కిరణ్ (స్కైరూట్) తమ లోతైన అవగాహనను వెల్లడించారు. స్మార్ట్ తయారీలో మానవ-కేంద్రీకృత ఆవిష్కరణ యొక్క పాత్రతో పాటు అధునాతన సాంకేతికతలను మానవ నైపుణ్యంతో ఏకీకృతం చేయాల్సిన ఆవశ్యకతను వారు నొక్కి చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం: విద్యను క్రియాశీలమైన పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్చడం అనే అంశంపై నిడమర్తి ప్రశాంత్ (అవేవా),ఇమ్మాన్యు మేల్ గోసుల(ఈపీఏఎం),సనా హుస్సేన్ (ఎస్ఏపీ), రాజేష్ యెండూరి (వియాప్లస్)లతో కూడిన ప్యానల్ చర్చించింది. పరిశ్రమ యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను తీర్చడానికి పట్టభద్రులలో సాఫ్ట్ స్కిల్స్ , అనుకూ లత ,విమర్శనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతపై ఆలోచింప జేసేలా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తొలుత ,గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నిరంతరం నేర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామం టూ , పరిశ్రమ-విద్య మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో గీతం నిబద్ధతను ఆయన నొక్కి చెప్పారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో గీతం అంకితభావాన్ని వారు పునరుద్ఘాటించారు. ఇందులో పాల్గొన్న నిపుణులు తాజా పరిశ్రమ ధోరణులు, స్థిరమైన ఆవిష్కరణల భవిష్యత్తుపై లోతైన అవగాహన కల్పించారు.

## మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో

# ప్రముఖ పాత్ర పోషించాలి : ఇందుమతి శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతన మహిళా వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం - శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ ( వైస్) ఎక్స్పో 2025 హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కౌ నేషనల్ కాన్ఫరెన్స్కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరయ్యారు. మహిళా వ్యాపారవేత్తలకు బి2బి కార్యక్రమాలకు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెనేర్స్ మధ్య అవగాహనా ఒప్పందం (ఎం ఓ యు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేయబడినాయి. అలాగే 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు) 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి2బి ఎక్స్పో ఈవెంట్ జరిగింది. ఇందుమతి శ్రీరంగం ఈ సమ్మిట్లో శ్రీరంగం ఫౌండేషన్ తరఫున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు. సిఓ డబ్ల్యుఈ తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ప్రీమియర్ ఎనర్జీస్ కొత్త ప్రణాళికలు



హైదరాబాద్, మార్చి 2025: ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సలుజా వెల్లడించిన ప్రకారం, సంస్థ తెలంగాణలో మరో ప్లాంట్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే 2 గిగావాట్ల సోలార్ సెల్, 4.1 గిగావాట్ల సోలార్ మోడ్యూల్ తయారీ ప్లాంట్ కలిగిన ఈ సంస్థ, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (1 2025-26) కొత్త ప్లాంట్ను ప్రారంభించనుంది. **ప్రధాన అంశాలు:** ప్రస్తుత ప్లాంట్లో 5,000 ఉద్యోగాలు కొత్త పెట్టుబడితో మరో 1,500 మందికి ఉద్యోగ అవకాశాలు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో కేవలం 9 నెలల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తి. భౌగోళిక ప్రయోజనాల దృష్ట్యా 4 గిగావాట్ల సెల్ లైన్ విస్తరణ ఆంధ్రప్రదేశ్కు తరలింపు. మధ్యప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (గ్రా) భోపాల్ సమీపంలో 50 ఎకరాల భూమి కేటాయింపు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నంద్ కిషోర్ ఖండేల్వాల్, డైరెక్టర్ రేవతి రోహిణి పాల్గొన్నారు. చిరంజీవ్ సలుజా మాట్లాడుతూ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ పెట్టుబడులతో సోలార్ పరిశ్రమ విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీల అమలు కోసం వచ్చే నెల 11న, ఆమరణ నిరాహార దీక్ష. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, అధ్యక్షులు, మేకపోతుల నరేందర్ గౌడ్.




హైదరాబాద్ / మేజర్ న్యూస్:కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫల మయిందని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం. అధ్యక్షులు, మేకపోతుల నరేందర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లను మరోమారు దగాచేయడానికి యత్నిస్తోందని, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులాల గణన తప్పుల తడక అని, ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే బీసీల జనాబాను తక్కువ చేసి చూపించారని విమర్శించారు. తక్షణమే సమగ్ర కుల గణన తిరిగి చేపట్టాలని మేకపోతుల డిమాండ్ చేశారు. జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ, రిజర్వేషన్ ల చట్టభద్దతపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని, ఈ విషయం లో ప్రజా స్వామిక వాదులు, బీసీ మేధావులు, సంఘాల నేతలు, ప్రజలు ప్రభుత్వం బీసీలపట్ల చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని విజ్ఞప్తి చేసారు. దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జనాబా లెక్కలు, కులాలవారీగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు.



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పాతబస్తీనుంచి తనకు ఏమ్మెల్సీగా తగిన అవకాశం కల్పించాలంటూ పాతబస్తీ సీనియర్ కాంగ్రెస్ నేత కె. వేంకటేష్ శుక్రవారం గాంధీ భవన్లో టి.పి.సి.సి. అధ్యక్షులు బి.మహేష్కుమార్గౌడ్నుకల్సి వినతిపత్రం అందజేశారు.

# మోదీ కొత్త కార్మిక చట్టాలతో మహిళా కార్మికులకు ముప్పు

## – తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి. ప్రేమ్ పావని

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మోదీ ప్రభుత్వ కొత్త కార్మిక చట్టాలు (లేబర్ కోడ్ లు) మహిళా కార్మికులకు గణనీయమైన ముప్పును కలిగిస్తాయని, వారు ఇప్పటికే ఎదుర్కొంటున్న వివక్షను మరింత తీవ్రతరం చేస్తాయిని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి. ప్రేమ్ పావని ఆందోళన వ్యక్తం చేసారు. సమాన పనికి సమాన వేతనం అనే ఆదేశాన్ని తుడిచిపెట్టడం, మహిళా కార్మికులపై వివక్షను అనుమతించడం చేస్తాయన్నారు. తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం, తెలంగాణ రాష్ట్ర కమిటీ , భారత జాతీయ మహిళా సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి సంయుక్తాధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య పతాకాన్ని పి. ప్రేమ్ పావని ఆవిష్కరించినంతరం ... మహిళలపై వివక్షను నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ కార్యాలయం నుండి నారాయణగూడ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. 'మహిళలపై హింసను ఆపండి', 'స్త్రీ భ్రూణ హత్యలను ఆపండి', 'కట్నం అడగడానికి బిచ్చగాడిగా ఉండకండి', 'మహిళలపై వివక్షను నిర్మూలించాలని' నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పి. ప్రేమ్ పావని మాట్లాడుతూ .. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్ లు మహిళా భద్రతా చర్యలను విస్మరిస్తాయని, రాత్ర షిఫ్టకు కేటాయించడానికి అనుమతిస్తాయని అన్నారు. ప్రసూతి ప్రయోజనాలను కూడా తగ్గిస్తాయని, పిల్లల సంరక్షణ సౌకర్యాల ఏర్పాటుకు అనుమతించవని, వీటితోపాటు వేతనాలను తగ్గించడం వంటివి జరిగి, శ్రామిక శక్తిలో లింగ ఆధారిత అసమానతలను




శాశ్వతం చేస్తాయని తెలిపారు. వేతనంలో సమానత్వం, సామాజిక భద్రతను నిరాకరించే నూతన కార్మిక కోడ్ల రద్దుకై మహిళలు పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పి. ప్రేమ్ పావని పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి అధ్యక్షురాలు పడాల నళిని మాట్లాడుతూ... ప్రతి స్త్రీ గౌరవం, సమానత్వం మరియు మర్యాదతో కూడిన జీవితాన్ని గడపడానికి హక్కులు కల్పించే రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. ఛాయాదేవి మాట్లాడుతూ.. భయం, బలవంతం, హింస లేదా వివక్షత నుండి విముక్తి పొందితేనే దేశంలో మహిళలకు నిజమైన స్వాతంత్రం లభిస్తుందని పేర్కొన్నారు. మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హైదరాబాద్ జిల్లా నేతలు షహనా అంజుమ్, అరుణ, మాధవి, ఈదమ్మ, శారదా, ఫైమీద తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

## – రాజీవ్‌గాంధీనగర్ నివాసులు వసంత్ విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. 1993 సంవత్సరములో ఆనాటి ప్రభుత్వం ద్వార భర్తలేని అందురాలైన మా చెల్లి చంద్రమ్మకు లభించిన 50 గజాల ఫాండీ పట్టా స్థలంలో నిర్మించుకుంటున్న రేకుల ఇంటిపై కొందరు విష ప్రచారం చేస్తు మా చెల్లిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు నిర్మాణాన్ని నిలిపివేశారు. నిజానిజాలను పరిశీలించి మా చెల్లికి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని చంద్రమ్మ అన్న వసంత్ గురువారం కలెక్టర్ అలాగే ఆర్‌డీఓ కార్యాలయాలలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం వసంత్ విలేకరులతో మాట్లాడుతూ దేవుడు వరమిచ్చినా మధ్య వర్తులు అడ్డుకుంటరన్న నానుడి మాటకు మేము ఉదాహరణగా నిలుస్తున్నాము. గతంలో ఈ స్థలం విషయంలో అందిన ఫిర్యాదులపై సంబంధిత శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రారంభించిన నిర్మాణాన్ని ఇప్పుడు నిలిపివేయడం ఏమిటో అంటు నిట్టుర్చారు. స్థానిక కార్పొరేటర్‌ను తప్పుదోవ పట్టిస్తు కొందరు బస్తీ నాయకులు తమ పబ్బం గడుపుకోవాలని చేస్తున్నారు. వారి ఆగడలాను తట్టుకోలేక పోలీసుస్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేయడం జరిగింది. నిజానిజాలను పరిశీలించి అందురాలైన మా చెల్లికి న్యాయం జరిగే విధంగా సహాయం చేయాలని అధికారులకు, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డికి వసంత్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖ ఆర్ఐ వివరణ కోరగా ఆ స్థలం విషయంలో అందుతున్న ఫిర్యాదులపై ఎంఆర్ఓ ఆదేశాల మేరకు రిపోర్ట్ సిద్ధం చేసి ఉన్నతధికారులకు అందజేస్తున్నాము. విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఐసిసిసి బిల్డింగ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,జాయింట్ సి.పి. పరిమళ హన్నా నూతన్,కార్ హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి. లావణ్య నాయక్,సి.పి. కార్యాలయం ఏ.ఓ. శ్రీదేవి, ఏ.ఓ. శైలజా,కార్ సూపరింటెండెంట్ వెంకటరత్నలు పాల్గొన్నారు. వారి సమక్షంలోనే మహిళా దినోత్సవ వేడుకల కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను మహిళా పోలీసు కిందిస్థాయి అధికారిణులకు ఘనంగా సత్కరించి, మహిళా దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలనుకూడ ముఖ్య అతిథులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. శిరీషా పాల్గొని,ఉమెన్ అండ్ ఆవేర్‌నెస్ ,క్యాన్సర్‌పై మహిళా పోలీసులకు, కిందిస్థాయి అధికారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

# మెగాసిటీ స్కూల్‌లో కల్చరల్ ఫెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మెగాసిటీ హై స్కూల్ శుక్రవారం విద్యార్థులతో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా ఎంఈవో శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డి, పీవీ ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్, మెహందీ, ఫుడ్ స్టాల్స్, వివిధ రకాల గేమ్స్, ఫొటో బూత్ వంటి వాటిని వారు తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్నప్పుటి నుంచే విభిన్న ఆలోచనలు వస్తుంటాయి. అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ సంకోజు వాసు, వైస్ ప్రిన్సిపల్ ఎన్.స్వాతి, హైస్కూల్ ఇన్‌చార్జి వెంకట్ నారాయణ, బైకని నర్సింహ, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎమ్మెల్సీలను కలిసిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శుక్రవారం కలిశారు. కరీంనగర్–అదిలాబాద్–మెదక్–నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డా.అంజిరెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య విజయం సాధించడంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఇన్‌చార్జి చంద్రశేఖర్ తో కలిసి కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివం హిల్స్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శుక్రవారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన స్థానిక సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ శివం హిల్స్ కాలనీ పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, పవర్ బోర్ సుమారు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసుకున్నామని, రోడ్డు నెం. 3 లో ఉన్న పార్క్ లో రూ.1.20 లక్షలతో 700 ఫీట్స్ తో వేసిన బోర్ కు 5హెచ్ పీ మోటార్‌ను సాంక్షన్ చేయించినట్లు గుర్తుకు చేశారు. రోడ్డు నెం. 4 లో సుమారు రూ. 13 లక్షలతో భూగర్భ డ్రైనేజీ లైన్ కూడా తొందరలో నిర్మించుకోబోతున్నామని తెలియజేస్తూ, మిగిలి ఉన్న ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, సత్యం రెడ్డి, నర్సిరెడ్డి, రత్నాకర్ రెడ్డి, గౌతమ్, రామలింగం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, బిజెపి నాయకులు ఎల్లారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, సాయిరామ్ గౌడ్, జయతేజ, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ–విదేశాల్లో నకిలీ ట్రేడింగ్ లావాదేవీలు కొనసాగిస్తున్న ఘరానా మోసగాడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ట్రేడింగ్ పేరిట తప్పుడు వ్యాపార లావాదేవీలను సృష్టించి, అమాయకుల ఖాతాలకు తూట్లు పొడిచి,ఏకంగా భారతదేశంలోనేగాక, నేపాల్,చైనా దేశాల్లోకూడ నకిలీ ట్రేడింగ్ వ్యాపారాల లావాదేవీలు సృష్టించి,ఏకంగా 18 కేసుల్లో నిందితుడుగా ఉన్న ఓ ఘరానా మోసగాడిని హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ యూనిట్ డి.సి.పి. దారా కవిత తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....గుజరాత్ రాష్ట్రం సూరత్ నగరానికి చెందిన సవాలియా రవి (25),అహ్మదాబాద్‌కు చెందిన ఇతని స్నేహితుడు కిషన్‌లుకల్సి అసోసియేట్ పేరిట పలు రకాల నెంబర్లతో మూలే బ్యాంక్‌లలో ఖాతాలను తెరిచినట్లు,వీరిద్దరు నకిలీ ఐ.డి.లు సృష్టించి,నేపాల్,చైనా దేశాల్లోకూడ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు సృష్టించారన్నారు. వీరిద్దరిలో ఓ నిందితుడు ఐసిఐసిఐ బ్యాంకులో "ఎం/ఎస్ లుక్స్ అండ్ లైక్స్" పేరిట బ్యాంకులో ఖాతా తెరిచాడు.వీరు సైబర్ ప్రాడుర్స్ టెలిగ్రామ్,రూ.21లక్షలను బాధితులకు అందజేసినట్లు తప్పుడు వ్యాపార లావాదేవీలు జరిపినట్లు పోలీసు విచారణలో తేలిందని,వీరిద్దరుకల్సి నకిలీ ఐ.డి.లను సృష్టించి,ఏకంగా దేశ,విదేశాల్లో కల్పి మొత్తం రూ. 8కోట్ల మేరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఇతని స్నేహితుడైన కిషన్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా గత ఏడాది నవంబర్,22వ తేదిన సైబర్ క్రైమ్ పోలీసులకు నగరానికి చెందిన ఓ బాధితుడు తనను ఓ కంపెనీవారు తమ సంస్థలో పెట్టుబడి పెడితే,ప్రతి రోజు లాభాలను పొందవచ్చంటూ వాట్సాప్ గ్రూప్‌లో నమ్మించడంతో,తాను నమ్మి,ఏకంగా ఐ.పి.ఓస్ కొనుగోలుచేసి,రూ.87,51,400లను ఆ సంస్థలో పెట్టుబడి పెట్టి నిండా మోసపోయాడని డి.సి.పి. తెలిపారు. కేసు నమోదు చేసుకుని తమ పోలీసులు సవాలియా రవిని చాకచక్యంగా వ్యవహరించి, అతన్ని అరెస్టు చే సినట్లు,అతని స్నేహితుడైన కిషన్‌కోసంకూడ గాలిస్తున్నట్లు,నగరవాసులు ఏవరుకూడ వ్యక్తిగత సోషల్ మీడియాను,ఫెస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్‌లలో డబ్బులు పెట్టుబడి పెడితే,అధిక లాభాలు వస్తాయని నమ్మి మోసపోవద్దని డి.సి.పి. దారా కవిత కోరారు. ఈ కేసును సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శివమారుతి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాద్‌రావు,ఎస్.ఐ. సిహెచ్. విజయ్,పి.సి.లు బి. రవి శంకర్,జి. భాస్కర్,జి. వెంకటేష్,,కె.సాగర్, వినయ్‌కుమార్‌లు ఎంతో కఠినంగా వ్యవహరించి,ఘరానా సైబర్ నేరగాడిని అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు.